శ్రీ వెంకటేశ్వర మోటారు లారీ అండ్ బస్సు సర్వీసు లిమిటెడ్‌వారి బస్సు వెనకాలే ఎఱ్ఱటి దుమ్ము రేపుకుంటూ వచ్చి రోడ్డు మలుపులోని మర్రిచెట్టుక్రింద ఆగింది.

బస్సులోనుంచి కృష్ణమూర్తి దిగే లోగానే, క్లీనరు బస్సు టాపుమీదకి లాఘవంగా ఎక్కేసి సూటుకేసూ, హోల్డాలూ దించేశాడు. కృష్ణమూర్తినీ, సూటుకేసునీ, హోల్డాలునీ వెనకాల వదిలిపెట్టి బస్సు మళ్ళీ దుమ్ము రేపుకుంటూ వెళ్ళిపోయింది.

కృష్ణమూర్తి సిగరెట్టు ఒకటి ముట్టించి రెండు జేబుల్లోకీ చేతులు పోనిచ్చుకుని చుట్టూ ఒకసారి చూశాడు.

తను వదిలిపెట్టి వెళ్ళిపోయినతరవాత యీ పన్నెండు సంవత్సరాలలోనూ పనసపాడులో ఏమీ మార్పు రాలేదని రోడ్డు మలుపూ, మర్రిచెట్టూ ఎదురుగా పుంతా చెపుతున్నాయి.

తనలోమాత్రం ఈ పన్నెండు సంవత్సరాలూ చాలా మార్పు తీసుకువచ్చాయని తెల్లటి డ్రిల్లుఫాంటూ, పోలిష్ చేసిన నల్లటి బూటూ సాక్ష్యం పలుకుతున్నాయి.

ఆ మఱ్ఱిచెట్టు ఎప్పటిలాగా ఆరోడ్డు మలుపులోనే ఉంది. చెట్టుకు ఎదురుగా రోడ్డుకి అవతలప్రక్కన పనసపాడు పోయే పుంతకూడా ఈపక్కనీ ఆపక్కనీ బ్రహ్మ జెముడుడొంకలతో సహితం అల్లాగే ఉంది. మర్రిచెట్టుని ఆనుకునిఉన్న షెడ్డులోని సోడాషాపూ అక్కడే ఉంది.

ఆ సోడాషాపులో ఒకఅమ్మాయికూర్చుని ఉండేది. బలేషోకీలా—చాలాచాలా చెప్పుకునేవారు ఆ అమ్మాయినిగురించి కథలు. చిన్నా పెద్దా అందరూ ఏదో ఒకవంక పెట్టుకుని ఆకొట్టుదగ్గరకి వచ్చి రోజూ, ఆ అమ్మాయినిచూసి పోతూండేవారు.

ఆ అమ్మాయి ఇప్పుడు కొట్టులో లేదు. ఎవరో ఆసామీ తలగుడ్డ చుట్టుకుని నోట్లో యింత పొడుగుచుట్ట పెట్టుకుని, చిల్లర డబ్బులు లెక్క చూసుకుంటున్నాడు.

ఆచెట్టు మొదట ఒక ముసలమ్మకూర్చుని, మొక్కజొన్నపొత్తులూ, రేగలూ వగైరా ఏకాలంలోవచ్చేవి ఆకాలంలో అమ్ముతో ఉండేది. ఆ చెట్టుక్రిందకి ఎవరు వచ్చినా వాళ్లని పలకరించి పుట్టు పూర్వోత్తరాలు కనుక్కోకుండా వదిలేది కాదు. తనుకూడా చాలాసార్లు ఆ అవ్వదగ్గర ఏవేవో కొనుక్కుని తింటూ అవ్వచెప్పే కబుర్లు వింటూ కూర్చునేవాడు - చాలా మంచి అవ్వ! ఇంకా బతికిఉందో లేదో!

ఒక్కసారి తల ఎగరవేసుకుని, నిటారుగా నిలబడి, ఒళ్లు విరుచుకుని, జేబులో చెయ్యి బయటకుతీసి క్రాపు సద్దుకుంటూ పుంతకేసే చూస్తూ ఆలోచనలో పడిపోయాడు.

ఇంతలోనే ఎవరో తన ప్రక్కన చేరి, "పనసపాడు పోవాల్నం?" అని అడిగాడు.

'అవును' అని సమాధానం చెబుతూనే తల ఇటుతిప్పిచూశాడు కృష్ణమూర్తి.

## 'మోహన్'

సోడాషాపులో మనిషి చిల్లర లెక్కపెట్టడం పూర్తిచేసి, ఎప్పుడు వచ్చాడో కర్రమీద ఆనుకుని చుట్టపొగ వదులుతూ తనవేపు వింతగా చూస్తున్నాడు.

"ధాన్యాల తణిఖీ ఆఫీసరల్లే ఉందే!" అన్నాడు మళ్ళీ ఆ పెద్దమనిషి, తను సరిగ్గా గుర్తించానన్నట్లు చూస్తూ.

కృష్ణమూర్తికి చిరాకు వేసింది. వీళ్ళకి కావలసిందీ, అక్కరలేందీ ఏమీ లేదు. అందులో ఎవరైనా కొత్తమొహాలు కనుపిస్తే వెర్రి పుట్టుకొస్తుంది వీళ్ళకి.

"కాదులే! మునసబుగారి చుట్టాలం" అన్నాడు కృష్ణమూర్తి విసుగ్గా. ఆ విసుగు చూసి మళ్ళీ ప్రశ్న వెయ్యడానికి సాహసించలేదు ఆ పల్లెటూరిమనిషి.

కృష్ణమూర్తి తన సామానువైపు చూస్తూ నిలబడి పోయాడు. రెండుమైళ్ళయినా. ఆపుంతంబటపడిపోవాల్నె! ఈ సామాను ఏల్లాగ?

కృష్ణమూర్తి అవస్థ గుర్తించాడు, పల్లెటూరి మనిషి -

"కుర్రాడ్ని తోలుతా నుండండి" అని వెనక్కి తిరిగి షెడ్డువెనకాల పాకలోంచి ఎవర్నో కేకవేశాడు - పన్నెండేళ్లకుర్రాడు బయటకు వచ్చాడు.

"ఆ సామానుతో అరికూడా ఎల్లి మునసబుగారింటికాడ దిగిడిచిరా - ఏమైనా యిత్తారులే ఎల్లు" అన్నాడు.

కుర్రాడు మాటాడకుండా, పెట్టే హోల్డాలూ నెత్తిన పెట్టుకుని "మరిపదండి" అన్నట్లు చూశాడు.

కృష్ణమూర్తి సిగరెట్టు అవతల పారవేసి రెండుచేతులూ మళ్ళీ జేబుల్లో పెట్టుకుని పుంతలోకి జొరబడ్డాడు. నడుస్తుంటే అతని మనస్సు పనసపాడుమీదా, తన చిన్నతనం మీదా మసలింది.

రమణయ్యా, రామిరెడ్డీ, తనూ జెట్టాపట్టా లేసుకుని, తోటలల్లోనూ, చేలల్లోనూ పొద్దస్తమానం తిరిగేవాళ్ళు. వాళ్ళు ముగ్గురూ తోటల్లో పడ్డారంటే - ఆ తోట యజమాని చెట్లకాయలకింక ఆశ వదులుకోవలసిందే. అందులో రమణయ్య మరీను - తాడి చెట్లు సైతం ఎక్కి ముంజెలు కొట్టేవాడు - రమణయ్య తన్ని వదిలిపెట్టి ఉండేవాడుకాదు- ఎవర్ని ఎప్పుడూ గట్టిగా మాట అని ఎరగడు మళ్ళీ -

ఇప్పుడు ఏంజేస్తున్నాడో రమణయ్య.

పచ్చటిచేలూ, చేలవెనకగా రంగురంగుల ఆకాశం. పొద్దున్నా, మధ్యాహ్నం సాయంత్రం ఎప్పటికప్పుడు ఏవేవో క్రొత్తదనాలు చూపుతూంటే ఆరంగుల్లోకిచూస్తూ చెట్లుఎక్కి, పొలాల్లో తిరిగీ, కబుర్లు చెప్పుకుంటూ హాయిగా ఉండేవాడు - రామిరెడ్డి పదాలు బాగా పాడేవాడు.

ఇన్నిసంవత్సరాలూ వీళ్లమాటే మరిచిపోయాడు తను. మద్రాసులో, తనకాలేజీ, ప్రాక్టీసూ, థియేటర్లూ, బీచీ, వీటిమధ్య ఈ గ్రామాన్నీ, ఆనాటిమిత్రుల్నీ పూర్తిగా మరిచిపోయాడు.

ఇప్పుడైనా అమ్మ 'ఆపొలం సంగతేదో కొంచెం చూసుకురారా' అని మిమపెట్టి తనని తొందరపెట్టకపోతే, అసలు ఇక్కడికి వచ్చేవాడేకాడేమో!

అసలు రహస్యం అమ్మకీ తనకీ కూడా తెలుసు, మామయ్య అమ్మని ఊరికే తొందర చేస్తున్నాడు - సుశీలని తనకి చేసుకోమనీ, ఒకసారి వీలుచేసుకునివచ్చి చూసి పొమ్మనీ -

పెళ్లిమాపులు, ఆ ఆర్భాటం అంటే తనకి అసలు కిట్టదు. అదంతా ఒక 'ఫార్సు' లాగ ఉంటుంది. అంతా పాతకాలంపద్ధతి అది - అమ్మకీ తెలుసును తన సంగతి. అందుచేతే అసలు విషయం అనకుండా, వ్యవహారం మీద వెళ్ళమంది -

తనూ అనుకుంటున్నాడు. ఆ నాలుగేళ



లోపలి వసారాలోకి వచ్చేసరికి గోడకి చేరబడి కూర్చుని సుశీల మొహం ఎట్టాగా చేసుకుని ఏదో ఆలోచిస్తూంది.

రాల పొలం అమ్మేసి, మద్రాసులో చే రెండు ఇళ్ళు వేస్తే - అద్దె డబ్బులూ కిడతాయి తనకి ఇల్లూ ఉంటుంది ఈ కవుళ్లు, వసూళ్ళు - బాధ తను పడలేడు మామయ్య మాత్రం ఎంతకాలం చూస్తాడు తన వ్యవహారాలు - ఎంత పలుకుబడిఉంటేమాత్రం?

మామయ్య చాలా గొప్పవాడు. ఊళ్ళో అందరికీ అతన్నిచూస్తేనే హడలు. పెద్దపెద్ద మీసాలూ అతనూ, చేతులో కర్ర, తలకి పాగా వెనకాల తలారితో దారంట నడుస్తూంటే, వీధివీధంతా ఒదిగి నడిచేవారు - మరి ఆ ఊరి మునసబు మామ మామయ్య తలుచుకోకపోతే ఎవరిపనీ నడవదు - తనకి ఇంకా జ్ఞాపకం ఉంది - చిన్నతనంలో అంతా మామయ్యనిగురించి చెప్పుకోవడం - దుక్కల్లాంటి ఇద్దరు దొంగల్ని కర్రతో గట్టిగా ఉతికి ఇద్దర్నీ రెండుచేతులా ఒక్కడూ లాక్కుపోయి ఠాణాలో అప్పజెప్పి వచ్చాడట - బలే ధైర్యం మామయ్యకి.

ఆలోచిస్తూ నడుస్తూన్న కృష్ణమూర్తి కాలు గతుకులోపడి గబుక్కున పడబోయి ఆపుకున్నాడు - కుర్రాడు అది చూసి నవ్వాడు. కృష్ణమూర్తి ఆలోచనల్లోంచి బయటపడ్డాడు -

వెధవపుంత - ఒక్కళ్ళకి ఈపుంతకి ఇంత కంకరపోసి రోడ్డువేద్దాం అన్నధ్యాసయినా కలగలేదు - అయినా సిమెంటురోడ్లూ తారు రోడ్లూ గొప్పవాళ్ళు కారుల్లో పోయేచోట్ల కాని, ఈ పల్లెటూరు ఎలాగపోతే ఎవరికి పట్టిందేం?

ఇంకా ఎంతదూరం నడవాలో! ఎంత నడిచినా తరగటల్లేదు తన చిన్నతనంలో రోడ్డుమలుపునుంచి ఊరికి ఒక్క అంగలో వచ్చేసేవాడు -

మధ్యలో పంట కాలవ దాటాల్సి వచ్చింది - కాలవలో నీళ్ళు పూటుగా ఉన్నప్పుడు ఒక తాడిచెట్టు అడ్డంగా పడేసేవారు దానిమీదనడిచి దాటేవాళ్లుఅంతా - ఇప్పుడు నీళ్ళు అంతగా లేవు బురదగా ఉంది కాలవంతా. ఇప్పుడు కూడా ఒక తాటిబద్ద బురదలో సగం కూరుకుపోయి ఉంది బూట్లు విప్పి కుర్రాడిచేతికిచ్చి, లాగు మోకాళ్ళపైకి జాగ్రత్తగా మడిచి కాలవదాటి - పక్కతోటలోఉన్న దొరువులో దిగి కాళ్లకి పట్టిన బురద శుభ్రంగా కడుక్కున్నాడు - ఊరు యింక అట్టే దూరంలో లేదు

ఆ పంటకాలవంటే కొంచెం దూరం పోతే, మామ చేనూ - అవతలగా తనచేనూ ఉన్నాయి.

కుప్పలు నూరుస్తూంటే చిన్నతనంలో, మామయ్యతోటీ, నాన్నతోటీ పొలంలోనే ఉండిపోయేవాడు చీకటిలోకూడా పాలేరు అయినా వెంటరాకుండా సుశీల అందరికీ అన్నం తెచ్చిపెట్టేది - కొంచెంకూడా భయంలేదు దానికి పురుగూ పుట్రా వుంటాయనైనా లెక్కపెట్టకుండా పొలాలకి అడ్డబడి వచ్చేసేది - తనూ రాత్రి అక్కడే ఉండిపోయేది చింపిరిజుట్టూ తనూ, ఎప్పుడూ చిలిపిగా ఉండేది -

సుశీల ఇంకా అలాగ చిలిపిగా అల్లరి చేస్తూనే ఉందా? తనలాగ పెద్దదయిపోయి ఉంటుంది -

కృష్ణమూర్తికి తోటలమీదనుంచివస్తోన్న చల్లటిగాలితోపాటు తియ్యటి ఆలోచనలు

నాకు క్రొత్తగా పెళ్లి అయింది క్రొత్త పెళ్లాన్ని వెంటబెట్టుకొని అందరి యిళ్లకూ వెళ్లినట్లే మా కాలేజీ లెక్చరరుగారింటికి కూడా వెళ్లాను.

ఆయన వైవాహిక జీవిత పరమార్థాన్ని వివరించి, వేద కాలం నుంచీ నేటి అధునాతన యుగం వరకు వైవాహిక కర్మకాండలలో వస్తూవున్న మార్పులన్నీ ఏకరువుపెట్టారు. భార్యాభర్తలు అన్యోన్యంగా వుండాలంటే, వారుభయులూ పాటించవలసిన పద్ధతులను గురించి మరింత శ్రద్ధగా చెప్పుతూ, నాకు ఒక ముఖ్యమైన సలహా యిచ్చారు.

"నువ్వు ముఖ్యంగా ఓర్పు అలవాటు చేసుకోవాలి. ఏమంటావా?- మాటవరసకి నువ్వూ మీ ఆవిడ కలిసి సినిమాకు పోదాం అనుకొంటారనుకొందాం. సాయంకాలం 5 గంటలకి నువ్వు ఆఫీసునుంచీ తిరిగి వచ్చేసరికల్లా 'రెడీగా' వుండమని ఆవిడతో చెప్పి వెళ్తావు. తీరా నువ్వు తిరిగివచ్చిచూసేసరికి ఆవిడ ముస్తాబు యింకా పూర్తికాదు. అలాంటప్పుడు అవతల సినిమా దాటిపోతుందేమోనన్న యావకొద్దీ నీకు మీ ఆవిడమీద చిరాకు పుట్టుకొస్తుంది. అయినా నరే- ఆచిరాకు పైకి కనిపించనీయకుండా వెంటనే ఏదో ఒక పుస్తకం చదువు కొంటూ కూర్చో. ఈ పద్ధతి గనుక నువ్వు అలవాటుచేసుకోగలిగావంటే అనుకోకుండానే ప్రపంచ వాఙ్మయచరిత్రలోని వుదాత్త రచనలన్నిటిలోనూ పరిచయంగల వ్యక్తిగా తయారై పోగలవ్!"

# ఎండమావులు

కలిగాయి - హుషారుగా యీలవేసుకుంటూ వడిగా నడవడం మొదలుపెట్టాడు.

కుర్రవెధవ నడవలేక పరుగు మొదలుపెట్టాడు. అదిచూసి కృష్ణమూర్తి వడి తగ్గించాడు.

వంగ మొక్కలకి నీళ్ళు పడుతూన్న ఆసామీ ఒకడు కొత్తమనిషి రావడం చూసి ఏతాం నిలిపేసి మొహానికి చెయ్యి అడ్డం పెట్టుకుని చూడ్డం మొదలుపెట్టాడు - కృష్ణమూర్తికి చిరాకు పుట్టింది. ఆతోట దాటే వరకూ మళ్ళీ కొంచెం విసురుగానే నడిచాడు. తోటమలుపు తిరగగానే ఊరు కనుపించింది.

ఊరుచివర ఒక పెద్దఇల్లు - ఇంటిచుట్టూ ఎత్తయినమట్టిగోడ - కోటలాగఉంటుంది - ఫర్లాంగుదూరానికి కనిపిస్తోనే ఉంటుంది - ఆయిల్లు పెద్దరాజుగారిది. పెద్దరాజుగారంటే మహాదొడ్డ ఆసామీ - కాశీమజిలీ కథల్లో చెప్పుకునే రాజులాగ ఉండేవాడు ఆయన. తన చిన్నతనంలో వాళ్ళఇంట్లో ఒకపెళ్ళి జరిగింది. పెద్దరాజుగారి అమ్మాయిది - ఎక్కడెక్కడి జనం - అక్కడే ఉన్నారు. ఆ పెళ్ళి అయినన్నాళ్లూ తోలుబొమ్మలూ, మేళాలూ, బ్యాండు - సన్నాయి - బాణసంచా - ఒకటేమిటి ఎన్ని వినోదాలో! నెలలతరబడి చుట్టుప్రక్కల గ్రామాలంతా చెప్పుకున్నారు, ఆయన గొప్పతనం - ఎప్పుడూ ఆ యిల్లు జనంతో కిటకిటలాడుతూ ఉండేది.

ఆలోచిస్తూనే ఆ ఇంటి ముందుకి వచ్చేడు. ఆ యింటివైపు చూసేసరికి కృష్ణమూర్తికి గుండె ఆగిపోయినంత పనయింది.

ఇల్లంతా ఇప్పుడు పూర్తిగా పాడుపడిపోయింది. ఒకభాగం కూలిపోయింది - ఆ ఇంట్లో ఎవరూ లేరు.

కృష్ణమూర్తికి అడుగు ఇంకముందుకి పడలేదు. గుండెల్లో బరువుగా తోచింది.

తన మొహంలోకి విచిత్రంగాచూస్తూన్న కుర్రాణ్ని అడిగాడు. "ఈ ఇంట్లో ఎవరూ లేరా?" అని.

పదేళ్ళక్రిందటి పెద్దరాజుగారు పోయారట - ఆయనపోగానే, కొడుకులు ఇద్దరూ, అప్పులుపోగా మిగిలిన ఆస్తి పంచుకుని తగాదాలుపడి - చివరికి ఎవరివాటావాళ్లుఅమ్ముకుని తలోదారినీ పోయారట. అప్పటినుంచీ ఆయిల్లు అలాగే ఉండిపోయింది.

కృష్ణమూర్తి ఒక్క నిట్టూర్పు విడిచాడు.

తనుకూడా ఆ నాలుగు ఎకరాల పొలం తెగనమ్ముకునిపోతే.

'అనగా అనగా' అనే కథలోని ఒక ఆసామీగా మారిపోతాడు.

బరువుగా అడుగులువేస్తూ మామయ్యఇల్లు చేరుకున్నాడు.

చెప్పా పెట్టకుండా వచ్చిన అల్లుణ్ని చూసి రామయ్యకి ఆశ్చర్యం వేసింది.

"కబురు చేస్తే బండి పంపేవాణ్నిగా" అన్నాడుమామయ్య - మామయ్యకీవయస్సు వచ్చేస్తోంది అనుకున్నాడు కృష్ణమూర్తి. లోపల పని చేసుకుంటూన్న రంగమ్మ అల్లుడు రావడం చూసి నీళ్లు పుచ్చుకుని బయటకు వచ్చింది.

"చోద్యం చూస్తూ అలా నిలబడడమే కాని, దాహం గట్రా ఏమైనా కావాలో ఏమో అడగడం పెట్టండం ఏంలేదేం?" అని మొగుణ్ణి గదమాయించి, "ఇదేనేం రావడం" అని ప్రశ్న వేస్తూ నీళ్ళు అందించింది రంగమ్మ.

"తెలివిలేనివాడు. చెప్పినా తెలియదు - ఏమనుకోబోకు కిష్టయ్యోయ్!" అంది కాళ్లు కడుక్కుని మామయ్య పక్కనే కూర్చుంటూంటే. మామయ్య మాట్లాడకపోవడం కృష్ణమూర్తికి ఆశ్చర్యం కలిగించింది -

మునుపు మామయ్యఎదటపడడానికే రంగమ్మత్త దడిసేది. అటువంటిది - ఈ గదమాయింపుచూసి కృష్ణమూర్తి నోటంట మాట రాలేదు.

"అంతా కులాసాయేగా!" అన్నాడు మామయ్య ఏదో అడగాలని -

తనుకూడా సమాధానం అల్లాగే చప్పగా చెప్పాడు.

రంగమ్మ ఏదో మాట్లాడుతూనే ఉంది. ఆ మాటల్లో ఏం అర్థంలేదు. అడిగిందే అడుగుతో చెప్పిందే చెపుతూంటే, కృష్ణమూర్తికి ప్రాణం విసిగిపోయింది - జీవంలేని

పత్తా కానీ కబుర్లు అంటే ఒళ్ళుమంట - అందులో రంగమ్మ ఊర్మిళ వ్యవహారం వాగు తూంటే భరించడం చాలా కష్టం అయి పోయింది కృష్ణమూర్తికి.

సుశీల కూడా ఇల్లాగే మాట్లాడుతుందా? అనుమానం గుబుక్కున మసలింది మనస్సులో. సుశీల కనపడుతుందేమో నని ఇటూ అటూ చూశాడు. - కృష్ణమూర్తి రావడం చూసిన సుశీల జాడైనా లేకుండా లోపల ఎక్కడో దాక్కుంది.


ఒక్కసారిగా అందరిమీదా కారణం తెలియకుండానే అసహ్యం కలిగింది కృష్ణ


# ఈ ఉపఖండములో మలేరియా వలన ప్రతి సంవత్సరము 20 లక్షల మందికి పయిగా మృతి నొందుచున్నారు.

మలేరియా వల్ల కలిగే ప్రజా మారణసంఖ్య అటుండ యీ జాడ్యముచే నీరసించిన రోగులు యితర వ్యాధులకతి శీఘ్రముగా హతులగుట గమనించిన పయి భయంకర సంఖ్య మరియు పెరుగు దల సూచించును. మలేరియా సోకుడు నిన్నెల్లప్పుడు బెదరించుచుండును. యెందుకన నిన్నా రోగమంటుటకొక దోమ కాటు చాలును. యీ బెదరింపును నీవు నిర్లక్ష్యము చేసుకోజాలవు.

యీ దినమే నిన్ను మలేరియా బారినుండి 'పాలుడ్రిన్' కాపాడగలదు. ఒక అణా విలువయిన ఒక మాత్ర వారమునకొక తూరి సేవించుచున్న, రోగమును నీదరికి రానీయదు. నీవునీ కుటుంబమును మలేరియానుండి కాపాడు కోగల శాధ్యతకు కాగల ఖర్చు ఒకరికి ఒక వారమునకు ఒక అణా మాత్రమే. మోతాదులు తెలుసు కొనుటకు క్రింది వివరముల చూడుడు.

మలేరియా రోగకారణమైన దోమ ఒక కాటుతో మలేరియా క్రిములను నీ రక్తములో ప్రవేశపెట్టును. యెప్పుడును యేటవాలుగా మూగు ఆ దోమను నీవు సులభముగా గుర్తింప గలవు. వీటి అభివృద్ధి కాధారమైన నీటి నిలువలు ఇండ్ల



పరిసరాలలో వుంచ కుండిన మలేరియా బారి నుండి తప్పుకోగలరు. నిదురించు నపుడు దోమతెరను వాడుడు. దోమలను చంపుటకు 'గమెక్సేన్' క్రిమి కీటక సంహారిణిని మీ గృహములయందు చల్లియుంచుడు.

### యీ అపాయకర చిహ్నాముల గమనింపుడు:

మొదట చలిచే వణికించును, జ్వరము తగిలి చెమటలు పోయును. దేహమంతట నొప్పులు, తీపులు పుట్టును. యీ సూచనలను అశ్రద్ధ చేయక తక్షణమే వైద్య సలహా తీసుకొనుము. అప్పుడు నీకు మలేరియా సోకయున్న 'పాలుడ్రిన్' సేవించిన కొద్ది రోజులలో నయమగు ననియు, యికముందు రాకుండుటకు, అది ఎట్లు తోడ్పడ గలదో కూడ వైద్యుడు నీకు తెలియ పరచును. స్వచ్ఛమైన 'పాలుడ్రిన్' వుల్లిపొర కాగితములలో ఆరోగ్య విధానముగా సీలుచేయబడినవే దొరుకును. మాత్ర ఒకటి ఒకణా మాత్రమే.

# 'పాలుడ్రిన్'

## మలేరియాను తరిమివేయును




సేవించు విధానము

చికిత్సకొరకు: నడివయసుగలవారు, 12 యేండ్లకు మించినవారు ఒక మాత్ర వాడవలెను. 6 నుండి 12 సంవత్సరములలోగల పిల్లలకు అర్థ మాత్ర. 6 సంవత్సరముల వయస్సు మించని పిల్లలకు పావుమాత్ర చొప్పున ప్రతి దినము జ్వరము తగ్గువరకు యివ్వవలెను.

రక్షణార్థం: మోతాదు పై కనుపరిచినట్లే కాని వారమున కొకమారి నిర్ణీతమైన దినముననే సేవించుచుండవలెను.

'పాలుడ్రిన్'ను భోజనానంతరం సేవించి జలమునైనను, పాలనైనను ధారాళముగా త్రాగవలెననుసది జ్ఞాపకముంచుకొనవలెను.



ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్

ICP 75

# ★ ఎండమావులు ★

మూర్తికి - అప్పటివరకూ తను ఊహించుకున్నదంతా వ్యతిరేకంగా కనిపించింది. మహోన్నత్యాల నుంచి ఒక్కసారిగా జారి క్రింద పడ్డట్టయిపోయింది కృష్ణమూర్తికి.

రంగమ్మ లోపలి కెళ్ళిపోగానే ప్రాణం కొస్త తెప్పిరిల్లింది. నెమ్మదిగా ఒక సిగరెట్టు ముట్టించుకుని, మామతో చేను అమ్మకం విషయం ప్రస్తావించాడు.

“ప్రొద్దున్నే నలుగురునీ కదిపి చూద్దాంలే - తొందరేం?” అన్నాడు మామయ్య.

భోజనాలదగ్గరకూడా సుశీల కనుపించనే లేదు - తను ఎటో చూస్తూఉంటే ఒక పక్కనుంచి ఎవరో తరుముకు వస్తూ ఉన్నట్లు పరుగెత్తిపోయింది.

రంగమ్మ భోజనాలదగ్గర ఊరికే మొహమాట పెడుతూంటే ఏం తినబుద్ధికాలేదు కృష్ణమూర్తికి.

చేతులు కడుక్కుని - నడవలో సిగరెట్టు కాలుస్తూ మడత మంచంమీద హోల్డాలు పరుచుకుని ఆలోచిస్తూ పడుకున్నాడు కృష్ణమూర్తి - రమణయ్య - రామిరెడ్డీ జ్ఞాపకానికి వచ్చారు.

మామ చుట్టకాల్చుకుంటూ పక్కనవచ్చి కూర్చున్నారు - మామని అడిగాడు వాళ్లేంచేస్తున్నారని-

“రమణయ్య నీకు కనుపించలేదే?” అన్నాడు-

“ఎల్లాగ కనిపిస్తాడు - నే నిల్లా కదలలేదుగా?” అన్నాడు కృష్ణమూర్తి “సోడాషాపులో చూసేవస్తున్నా ననుకున్నాలే! కుర్రాడ్ని తీసుకువస్తే” అన్నాడు-మామ.

కృష్ణమూర్తికి ఆశ్చర్యం వేసింది - రమణయ్యకి సోడాషాపు గతి ఏంకాలింది? - వాడికి ఆస్తి బాగా ఉండేదే! అనుకున్నాడు.

“వట్టి పన్నాసిలే-ఉన్నదంతా అముండకొట్టి-దాంతో తేఉంటున్నాడు” అన్నాడు మామ-

అంత మంచి రమణయ్య ముండల్ని మరిగి-రౌడీలాగ తిరుగుతున్నాడుట! అందరికీ వాడిని చూస్తే ఇప్పుడు అసహ్యమే.

రామిరెడ్డి బాగా వనకవేశాడు. ఎంతసేపూ తనూ, తన పంచాయితీబోర్డు ప్రెసిడెంటుగిరీ తప్పితే, పల్లెత్తు ఉపకారం ఎవరికీ చేసి ఎరగడు. ఆ తాసిల్దారునీ, రెవిన్యూ యిన్స్పెక్టరునీ కట్టుకు తిరుగుతూంటే వాళ్ళకి జడిసి రామిరెడ్డిని ఎవరూ ఏమీ అనలేక పోతున్నారుట.

రామిరెడ్డీ రమణయ్యా ఒకళ్లకొకళ్ళు ఎదురుపడ్డారంటే ప్రళయం ముంచుకొస్తుంది. వాళ్లిద్దరికీమధ్య తగువులాట తలలు బద్దలు కొట్టుకునే దాకా వెళ్ళింది.-

తను ఆదర్శప్రాయంగా ఇంతవరకూ ఎంచుకుంటున్న మిత్రులు యిద్దరికథా వినేసరికి కృష్ణమూర్తి మనస్సు చివుక్కుమంది. ఎంత ఉంటే మట్టుకు-ఈ పల్లెటూళ్ళవాళ్ళ బుద్ధులే అంతలే, అనుకున్నాడు-రాత్రంతా సరిగా నిద్రపట్టలేదు-మర్నాడు వ్యవహారం తేల్చుకుని వెళ్ళిపోవా లనుకున్నాడు.

పొద్దున్నే రంగమ్మ ఒక అడుగు పొడుగున్న గ్లాసునిండా కాఫీయిచ్చింది కృష్ణమూర్తికి. కాఫీ నోట్లో పోసుకునే సరికి వెగటులోచింది - అందులో నీళ్ళు పంచదారా తప్ప మరేంలేదు-ఇటూ అటూ చూసి మొక్కల్లోకి వంచేశాడు కాఫీ-దొడ్లోకి నీళ్ళుపోసుకునేందుకు వెళ్ళేసరికి సుశీల అక్కడే ఉంది. చాలా పెద్దదయింది-




దినదినమునకు
ఇంక మృదువైనటువంటియు,
ఇంక మనోహరమైనటువంటియునైన చర్మము

రెక్సోనాలోని కేడిల్‌తో ఈ అద్భుతమైన మార్పును మీరు తెచ్చుకొంటారు

రెక్సోనాయొక్క కేడిల్‌తోగూడుకొన్న నురుగును మీ చర్మముమీద బాగా రుద్ది తరువాత కడిగివేయండి. మీ చర్మము దినదినమునకు ఇంక మృదువుగాను, ఇంక స్వచ్ఛముగాను అగుటను చూస్తారు.




రెక్సోనా
ఇది ఒక్కటే కేడిల్* తో గూడిన సబ్బు

* చర్మమును పోషించేటటువంటియు, చర్మమును మెత్తగాచేయునటువంటియునైన నూనెల ఒక ప్రత్యేక మిశ్రమమునకు రిజిస్టర్డ్ పేరు.

RP. 101-50 TL

రెక్సోనా ప్రొప్రయిటరీ లిమిటెడ్ వారి తరపున ఇండియాలో తయారుచేయబడినది

మొహంలో అందంకూడా ఉంది - కాని నాజూకు లేదు-కృష్ణమూర్తి పలకరిద్దాం అనుకుంటూ ఉండగానే లోపలికి పారిపోయింది.-

ఒట్టి పల్లెటూరిది-కాస్సేపు మాట్లాడితేనే మొగుడూ పెళ్లాం అయిపోతారు కాబోలు ఇంత సేలో!

మామయ్య జోడు తొడిగి కఱ్ఱ పుచ్చుకుని వీధిలోకి బయలుదేరాడు.

కృష్ణమూర్తికి ఏంతోచక ఏదో పేపరు తనకూడా తెచ్చుకున్నది చదివిందే మళ్ళీ చదివాడు.

చాలాసేపు అయినట్లు తోచి పేపరు క్రిందపడేసి టైము చూశాడు - ఇంకా తొమ్మిదికూడా కాలేదు-కాలంకూడా ఈ పల్లెటూళ్ళో అన్నిటితోపాటూ తనని ఏడిపిస్తోంది అనుకున్నాడు. వచ్చి వచ్చి తను ఈ పల్లెటూళ్ళో పడ్డాడేమిటి? అంతమంది పిల్లలు చదువుకున్న వాళ్ళు ఉంటే అసలు సుశీలను గురించి అనుకోవడం తనదే తప్పు-మాట్లాడడానికి కూడా జంకే ఆ పిల్లతో తను యింకేం కాపరం చెయ్యగలడు?

క్రమంగా కృష్ణమూర్తి ఒక కునుకు తీశాడు. మామయ్య తిరిగి వచ్చే సరికి పన్నెండు అయింది. మామయ్య వెంట వెంకన్న వచ్చాడు. వెంకన్న తన చిన్నతనంలో తనచేనూ, మామయ్య చేనూ కవులుకి చేస్తూఉండేవాడు - ఎప్పుడూ మామ వెంట చేతులు కట్టుకుతిరిగేవాడు.-ఇప్పుడు వెంకయ్య చేతినిండా ఉంగరాలున్నాయి. మామ పక్కనే కూర్చున్నాడు.-

మామ తను గ్రామానికి మునసబుననీ, అధికారిననీ మరిచిపోయినట్లున్నాడు. మామతో సమానంగా వెంకయ్య కూర్చోడం కష్టంగా తోచింది కృష్ణమూర్తికి. వెంకన్న యిప్పుడు బాగా గడించాడు - మామ తన చేను వెంకయ్యకి బేరం చెప్పాడని తెలియగానే మరింతకోపం కలిగింది-

వెంకయ్యా. మామా ఒకళ్లి గొప్ప ఒకళ్లకి చెప్పుకుంటూ అలాగే కూర్చుండిపోయారు-వాళ్ళిద్దరికబుర్లూ వింటూంటే కృష్ణమూర్తికి అరికాలిమంట నెత్తికెక్కింది.-

రంగమ్మత్త పక్కగానే అంది-తన చేను బేరం పెట్టడానికి వెంకయ్య తప్ప ఇంకెవ్వరూ దొరకలేదు - మామకి. అంత అసమర్థుడు మరొకడు లేడనిపించింది.

వెంకన్న వెళ్ళిపోగానే భోజనాలుచేసి కూర్చున్నారు. రంగమ్మ బలవంతాన సుశీల చేత తమలపాకులూ అవీ పడెవలో కూర్చున్న కృష్ణమూర్తి దగ్గరికి పంపింది. సుశీల ముళ్లమీద నడుస్తోన్నట్టు నడుస్తూ ఆకులూ వక్కా అక్కడ పెట్టేసి లోపలికి పారిపోయింది. రంగమ్మ నెమ్మదిగా బయటకివచ్చి అసలు విషయం కదిపింది.

"పిల్ల పెద్దదయిపోతూంది-ఎప్పటినుంచో అనుకుంటూన్నదేగా-నీయిష్టం చెబితే ఏదో ఆ మూడుముళ్ళూ పడేయించాలని" అని అందుకుంది.

రంగమ్మ రకరకాలుగా చెబుతో-మాటల మీద మాటలు దొర్లించేస్తోంది. కృష్ణమూర్తికి తలనొప్పి ఎక్కువయింది.-తలుపు వెనకాల క్రింద సందులోంచి సుశీల చీర కుచ్చెళ్ళు కనిపిస్తున్నాయి - తన ఉద్దేశం తెలుసుకోవాలని అంత కుతూహలంగా ఉంటే, తిన్నగా అడిగితే సుశీలకే చెప్పేవాడుగా!-

అంతలో రామిరెడ్డి రావడంతోటి మాటలు అక్కడికి నిలిచిపోయాయి. అప్పటికి తప్పించుకున్నందుకు ధన్యోస్మి అనుకున్నాడు.

"జ్ఞాపకం ఉందా? కిష్టయ్యా?" అన్నాడు రామిరెడ్డి కూర్చుంటూ. మామ అప్పుడు బయటకువచ్చి కూర్చున్నాడు. - అంతవరకూ ఎక్కడున్నాడో! రామిరెడ్డి తన ప్రెసిడెంటుగిరీ, ఎలక్షన్లు, రాజకీయాలూ అన్నీ ఒక్కసారిగా కుక్కేసి మాట్లాడేస్తున్నాడు-ఆ మాటల్లో ఎంతసేపూ తనని గురించి తప్ప మరేమీ లేదు.-

మామ మధ్య మధ్య అందుకుని తన గొప్పతనంకూడా జ్ఞాపకం చేస్తూ సంభాషణలో అడ్డుపడ్డాడు.-

కృష్ణమూర్తికి అక్కడనుంచి పారిపోవాలని బుద్ధిపుట్టింది.-మర్యాదగా ఉండదని ఊరుకున్నాడు-

మాట తప్పించాలని - తన చేనుకి బేరం కుదిర్చిపెట్టమని అడిగాడు రామిరెడ్డిని.

"అదెంతపని-ఇదిగో యీ ఎలక్షను అయిపోయీ, ప్రెసిడెంటుగిరీ ఖాయం అయితే-ఒక్క నిముషం" అన్నాడు రామిరెడ్డి చిటిక వేస్తూ.

"ఏడిసినట్లే ఉంది" అనుకున్నాడు-కృష్ణమూర్తి.

మామ ఏదో పనిఉందని బయటకు వెళ్లిపోయాడు.

"ఏం మీమామ ఏం ఏర్పాటు చెయ్యలేదూ?" అని అడిగాడు. రామిరెడ్డి మామ పోయిన దిక్కు చూస్తూ.

"ఆఁ! చేశాడులే వట్టి పెయ్యమ్మ" అన్నాడు కృష్ణమూర్తి కోపం ఆపుకోలేక.

సంభాషణ మామమీదకి తిరిగింది.-చాలా వేళాకోళం అయిపోయింది మామ బ్రతుకు.

రామిరెడ్డి వెడతానని లేచాడు. లేస్తూ అడిగాడు.

"ఏం కిష్టయ్యా సుశీలని చేసుకుంటావంటగా? బూరిముక్కలు ఎప్పుడేం?" అన్నాడు.

"ఆఁ! చేసుకోవలసిందే-ఏం చూసి-యీ పల్లెటూరి మొహాల్ని" అనేశాడు అప్రయత్నంగానే కృష్ణమూర్తి.


నారసింహ లేహ్యము





బంగారు చేర్చబడినది మేహము, నిస్త్రాణ, నిస్సత్తువ, శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 8-4-0 పోస్టేజి 12 అ.

పి. సి. ఏ &కంపెని. "ఆయుర్వేదసమాజం" పెరిదేపి- నెల్లూరు జిల్లా.





# “ఎండమావులు”

రామిరెడ్డిని పంపేసి, లోపలి వసారాలోకి వచ్చేసరికి, గోడకి చేరబడి కూర్చుని సుశీల మొహం ఎఱ్ఱగా చేసుకుని ఏదో ఆలోచిస్తోంది.

ఆ ఆలోచనలో సుశీలకి అక్కడనుంచి పోవాలనే ధ్యాసకూడా కలగలేదు.

ఒకళ్లనొకళ్లని చూసుకుంటూ అలాగే ఉండిపోయారు. సుశీల అందంగానే ఉంటుంది, అనుకున్నాడు కృష్ణమూర్తి మళ్ళీ.

“జ్ఞాపకం ఉన్నానే?” అన్నాడు-

బావ పలకరించగానే లేచి నుంచుంది. సిగ్గుగా బావ మాట్లాడుతూంటే సమాధానం చెప్పక తప్పలేదు-

“జ్ఞాపకం లేకేం-చాలా పెద్దవాడివై పోయావు - అయినా నేం నీకు జ్ఞాపకం ఉండాలి గాని - పల్లెటూరి వాళ్ళంటే!” అంది. మొహం ఎఱ్ఱబడింది.

కృష్ణమూర్తి వాదన్ని చివరకున్నంగి - గోడచాటులనుంచి తనూ రెడ్డీ అనుకున్న మాటలన్నీ విన్నట్లుంది-

“ఎంతసేపటి నుంచి కూర్చున్నావేం?” అన్నాడు కృష్ణమూర్తి-

“ఎంతసేపన్నుంచి అయితే నేం? అయినా, చేసుకోవటం ఇష్టంలేకపోతే అడిగినప్పుడు చెప్పకుండా - వాళ్లదగ్గరా వీళ్లదగ్గరా నీ యిష్టం వచ్చినట్లు నాన్ననీ నన్నూ అంత వేళాకోళం చెయ్యటం ఎందుకు? నువ్వు గొప్పవాడివనా?” అంది కోపంగా, కళ్ళంట నీళ్ళు కుక్కుకుంటూ. “పరిస్థితులు కొంచెం మారే సరికి, వీళ్లంతా గొప్పవాళ్ళు - ఒకప్పుడు నాన్న నిమ్మస్తేనే వీళ్ళందరికీ పూటలు. నాకుమాత్రం ఆ సంగతి జ్ఞాపకం లేదేం” అంది సుశీల, కళ్ళ నీళ్ళు తుడుచుకుంటూ.

నాన్నని అలాగ వేళాకోళం చెయ్యడం సుశీలకి ఆత్మాభిమానం దెబ్బతిన్నది - బావ తనని పెళ్లిచేసుకోబోతాడని అంతవరకూ ఏమీ అనలేకపోయింది - ఇప్పుడు తనకేం భయం ఇంక? నాన్నని ఎవరు ఏమన్నా సుశీల సహించలేదు. అమ్మతో కూడా చాలాసార్లు దెబ్బలాడుతూ ఉంటుంది.-

కృష్ణమూర్తి మాట్లాడలేకపోయాడు.-

సుశీలకి ఇంత వివేకం ఉందా? తనే లేనిపోని ఊహల్లో పడి ఇంతకాలం కొట్టుకున్నాడు.

“చాలా మారిపోయావు సుశీలా!” అన్నాడు.

సుశీల మాట్లాడకుండా మెల్లిగా లోపలికి వెళ్లిపోయింది.

సాయంత్రం మామతో అన్నాడు తను వెళ్లిపోతున్నానని-“ఏం తొందర? యింకా చేను వ్యవహారం ఒకదారిన పడలేదుగా?” అన్నాడు మామ-

“నాకు ఇక్కడ ఏమీతోచదు-ఆ బేరం ఏదో నువ్వేచూసి ఉత్తరం రాస్తే, రాతకోతలకి మళ్లీవస్తానులే” అన్నాడు.

రంగమ్మ అడిగింది - “మరి ఏమాటా చెప్పావు కావు. పిల్ల పెద్దదయి కూర్చుంది. నీమీద ఆశపెట్టుకుని కూర్చున్నాం కదా!”

“మంచిరోజు చూసుకుని అమ్మకి రాయండి” అన్నాడు కృష్ణమూర్తి.

★

**అబలసుధ**


స్త్రీల కుసుమ వ్యాధులు అకాల హెచ్చు, ఋతుబద్ధము, ఋతుశూల, ఒడలునొప్పులు, తలనొప్పి, గుండెదడ కాళ్లు లాగుట, మనస్థిమితము లేకపోవుట, నిద్రపట్టకుండుట, నడుమునొప్పులు, బలహీనత, మలబద్ధము, హిస్టీరియా మొ॥ హరించును.

సీసా రు. 3/- వి పి. అ 0-14-0.

ఇండియన్ మెడిసన్ హౌస్,


లక్ష్మి టాకీసు రోడ్డు - విజయవాడ-2.

**తాతా అగ్రికో పనిముట్లు**




ద్విముఖ సమ్మెట

ఏ పని చేయవలసియున్నను, అగ్రికో పనిముట్లు పనికివచ్చును. హై-కార్బన్ ఉక్కుతో తయ్యారు చేయబడిన అగ్రికో పనిముట్లు దృఢముగా నుండి, దీర్ఘకాలం మన్నును.




మైసూరు మమ్మాటి


ప్రతి వ్యవసాయ పనికి **అగ్రికో** సమాధానము



హంస మెడ మమ్మాటి



అష్ట ముఖపు గడారు



వెలుచని మొన కూచి మొన పికాసీ

డి తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ, లిమిటెడ్

హెడ్ సేల్సు ఆఫీసు:

28 బి. నేతాజీ సుభాష్ రోడ్. కలకత్తా—1

బ్రాంచీలు:

బొంబాయి. మద్రాసు. నాగపూర్, అహ్మదాబాద్, సెకంద్రాబాద్, విజయనగరం క్యాంటన్మెంట్. జలంధర్ క్యాంటన్మెంట్ మరియు కాన్పూరు.

AG 3428